## ప్రమాణస్వీకారానికి రావాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 16 :** ఈ నెల 20న నిర్వహించే రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ గ్రేడ్-1 గ్రంథాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి రావాలని తెలంగాణ ఉద్యమనేత, ఎమ్మెల్సీ కోదం దరాంను ఆహ్వానించారు. గురువారం గ్రంథాలయ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు మదన్‌మోహన్‌రెడ్డి, టిజి శ్రీనివాస్, నక్క బాల్‌రాజ్ యాదవ్, క్యాసెట్ శ్రీను, జూపల్లి చంద్రశేఖర్, కత్తి చంద్ర శేఖర్, కృష్ణారెడ్డిలు ఎమ్మెల్సీ కోదండరాం ఇంటికి వెళ్లి ఆయనను కలుసుకొని ఆహ్వాన పత్రిక అంద జేశారు.



కోదండరామ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రంథాలయ కమిటీ సభ్యులు



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## హరగోపాల్‌కు ఎమ్మెల్యే సత్కారం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 16) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ నివాసి ప్రొఫెసర్ హరగోపాల్ గురువారం షాద్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రొఫెసర్ హరగోపాల్‌ను ఎమ్మెల్యే శంకర్ కలవగానే పాదాభివందనం చేసి తన మనసులో ఆయన పట్ల ఉన్న అపారగౌరవాన్ని చాటుకున్నారు. సొంత నియోజకవర్గమైన ఇరువురు మేధావులు ఒకరి అనుభవాలను మరొకరు పంచు కుంటూ కాసేపు మాట్లాడుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రొఫెసర్ హరగోపాల్ సూచనలు, సలహాలు ఇచ్చారు.



ప్రొఫెసర్ హరగోపాల్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## ఆహార భద్రత కార్డుల సర్వే పరిశీలన



ఆహార భద్రత కార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

**కీసర, జనవరి 16, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 20 మున్సిపాలిటీలలో గురువారం నుండి ప్రారంభమైన ఆహార భద్రత కార్డుల ఇంటింటి సర్వేను 17వ వార్డులో మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు. రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణీత గడువులో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే మెరుగైన వైద్యం

### ఎంపి ఈటల రాజేందర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపి రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కీసర, జనవరి16, ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం రాంపల్లిలో 15వ వార్షిక సంఘం నిధులు రూ.1 కోటి 43 లక్షలతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ భాస్క ర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ షఫీ పాల్గొన్నారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు జైపాల్ రెడ్డి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 16 :** అత్యున్నత రాజకీయ ప్రమాణాలు పాటించిన గొప్ప రాజనీతిజ్ఞుడు జైపాల్ రెడ్డి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన మహనీయుడు జైపాల్ రెడ్డి అని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, కొమ్ముకృష్ణ, జాంగారి రవి, గోవర్ధన్ గౌడ్, ఖదీర్, మాధవులు, జగదీష్, వాసు, దిలీప్ పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

**దౌల్తాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి అన్నారు. దౌల్తాబాద్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ట్రైనీ కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ఈనెల 16 నుండి ప్రారంభమవుతున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించి మండలంలోని 33 గ్రామపంచాయితీలో గ్రామ సభలు నిర్వహించి అందులోనే పూర్తి సమాచారం తీసుకోవాలన్నారు. తహశీల్దార్ గాయత్రి, అగ్రికల్చర్ ఏవో సంధ్య, డిటీ చాంద్‌పాషా, ఆర్‌ఐలు చంద్రశేఖర్, సునీల్ పాల్గొన్నారు.



హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద స్ఫూర్తి స్థల్ వద్ద దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి, మాడ్గుల మండలం ముద్దు బిడ్డ కీర్తిశేషులు శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి

తలకొండపల్లి, జనవరి 16, ప్రభాతవార్త

# పిహెచ్‌సి భవనాలకు మరమ్మతులు

### పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్‌జైన్

### పిహెచ్‌సిలోనే ప్రసవాలు నిర్వహించాలని డాక్టర్లకు ఆదేశాలు

**నవాబుపేట జనవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్‌ను, ఇన్‌షేంట్ వార్డును, లేబర్ గదిని పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో నిర్వహిస్తున్న లబ్దిదారుల గుర్తింపు సర్వేను, పులుమామిడి రెవెన్యూ పరిధిలో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత భవనాలను గుర్తించి వాటికి మరమ్మతులు చేయించేందుకు నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. ప్రసవాలు స్థానిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషిచేయాలని డాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కుటుంబ నియంత్రణ శత్ర చికిత్సలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మీనపల్లికలాన్‌కు చెందిన రైతు భాస్కర్ కలెక్టర్‌ను కలిసి రుణ మాఫీ చేయించాలని వినతి పత్రం ఇచ్చారు. జిల్లా వైద్యాధికారి వెంకటర మణ, తహశీల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, మండల వైద్యాధికారి రోహిత్, పంచాయతీ కార్యదర్శి గీత పాల్గొన్నారు.



పీహెచ్‌సీ పనులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్



డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

## సీహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

**మేడ్చల్, జనవరి 16, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు డయాలసిస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేదలకు ఈ డయాలసిస్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వాలు అందిస్తున్న సేవలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై మహేశ్వరం

**సిఎం దావోస్ పర్యటనలో స్కిల్ యూనివర్సిటీపై చర్చ**

**తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి టూర్**

**కాంగ్రెస్ సర్కార్‌కు వ్యక్తిగత కక్ష్యలు ఉండవు**

**మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, జనవరి 16 ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లలతో మాట్లాడుతూ ఫోర్త్ సిటీ ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్సిటీ సహా పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఇవాళ్టి నుంచి ఈ నెల 23వ వరకు సీఎం రేవంత్‌రెడ్డి బృందం సింగపూర్, దావోస్(స్విట్జర్లాండ్) పర్యటన కొనసాగుతుందని చెప్పారు. దేశ ప్రయోజనాలు, సమైక్యత, సమానవత్వం పెంపొందేలా ఏఐసీసీ కార్యాలయం ఢిల్లీలో నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ విషయంలో ఈ ఫార్ములా కేసు చట్ట పరిధిలో విచారణ జరుగుతుం దన్నారు. ఇందులో కాంగ్రెస్ జోక్యం చేసుకోభోదని స్పష్టం చేశారు.



సిఎం రేవంత్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

ఇప్పటికే హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన విషయాన్ని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు గుర్తించాలని సూచిం చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందని మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గంలో రోడ్లు, అభివృద్ధి, ఫోర్త్ సిటీ నిర్మాణానికి కావాల్సిన నిధులను పార్టీలు, విపక్ష నాయకులపై వివక్షత చూపకుండా సీఎం రేవంత్‌రెడ్డి కేటాయిస్తున్నారని స్పష్ట చేశారు.

## ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా పదోన్నతి

### అభినందించిన ఎస్పీ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో 9 మంది ఏఎస్‌ఐ అధికారులకు ఎస్‌ఐలుగా పదోన్నతి లభించిందని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. పదోన్నతి పొందిన వారు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్‌ఐలను జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారికీ సేవ చేస్తూ జిల్లాకు, పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

ఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన వారిని అభినందిస్తున్న ఎస్పీ కె.నారాయణరెడ్డి

## వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించాలి

### తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు

**కీసర, జనవరి16, ప్రభాతవార్త:** వ్యవసాయ, వ్యవసాయేతర భూములను క్షేత్రస్థాయిలో గుర్తించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కీసర తహశీల్దార్ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నంబర్ల వారీగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది ఖచ్చితంగా గుర్తించి వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని తహశీల్దార్ అశోక్‌కుమార్‌ని ఆదేశించారు. గ్రామాల వారిగా నిర్వహించే తనిఖీల నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు. అవసరమైన చోట సర్వేయర్ల ద్వారా సమాచారం సేకరించి లే అవుట్లు నాలాగా మార్చిన భూములను ఇండస్ట్రీ లకు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్ మ్యాపు ద్వారా చీర్యాల, గోదుమకుంట గ్రామాల సర్వే నంబర్ల ద్వారా కలెక్టర్ పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలను వివరించారు. లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

## అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాట్లు



నూతన విగ్రహాలతో బట్టు శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

**యాచారం, జనవరి16, ప్రభాతవార్త** యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్ జీవన్ రావ్ ల విగ్రహాల ఏర్పాటుకై విగ్రహాల దాత యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఒక లక్ష 30 వేల రూపాయలు అందజేశారు. విగ్రహాలను నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ గ్రామం నుండి గురువారం మాల్ గ్రామానికి ప్రతిష్టించ డానికి సన్నాలు చేశారు. కార్యక్రమంలో యాచారం మం డలం మాజీ జెడ్పిటిసి సభ్యులు చిన్నోళ్ల జంగమ్మ యాద య్య, మాల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, యాచారం మండలం నాయకులు చిన్నోళ్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, గుడు గుంట్ల కృష్ణ, విగ్రహాల కమిటీ అధ్యక్షులు మంద లింగం, మాజీ వార్డు సభ్యులు గడు గుంట్ల యాదయ్య, చిన్నోళ్ల వెంకటయ్య, చిన్నోళ్ల యాదయ్య, గుడు గుంట్ల రాములు, గడ్డ మీది మదార్, చిన్నోళ్ల గోపాల్, గడ్డమీది యాద య్య, చిన్నోళ్ల మల్లయ్య, జంగిలి యాదయ్య, మస్కు ముత్యా లు, బోడ ముత్యాలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

**రూ.100కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త :** ఈ నెల 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ. 6వేల రైతు భరోసా, అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విఫ్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో రూ.100కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో రూ.45కోట్ల అభివృద్ధి పనులకు మున్సిపల్ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జనవరి 26వ తేదీ నుండి సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి గత ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు 6వేల రూపాయాలతో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సాగుతు న్నాయని వెల్లడించారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో సాంకేతిక విప్లవం..

### ఐఏసి, ఏఐసిటిఈ అసిస్టెంట్ డైరెక్టర్ గిరీష్‌కుమార్ బాసిన్



మాట్లాడుతున్న ఐఏసి, ఏఐసిటిఈ అసిస్టెంట్ డైరెక్టర్ గిరీష్‌కుమార్ బాసిన్

**కీసర, జనవరి16, ప్రభాతవార్త:** ప్రపంచంలో సాంకేతిక విప్లవం కొనసాగుతుందని ఐఏసి, ఏఐసిటిఈ అసిస్టెంట్ డైరెక్టర్ గిరీష్‌కుమార్ బాసిన్ అన్నారు. గురువారం చీర్యాలలోని గీతాంజలి కళాశాలలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నేషనల్ స్టార్టప్ డేలో భాగంగా ఉద్యమోత్సవ్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో సాంకేతిక విప్లవం కొనసాగుతుందని అందులో విద్యార్థులను సారథులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కళాశాలలపై ఉందన్నారు. ఈ సాంకేతిక మార్పులతో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలతో పాటు వారిలోని అంతర్గతంగా ఉన్న ఇతర నైపుణ్యాలను కూడా ప్రోత్సహించే విదంగా అవసరమైన కార్యక్రమాలు నిర్వహించి వారిని సమాజ అభివృద్ధిలో భాగం చేయలని హితవు పలికారు. ఎంఒఈ ఏఐసిటిఈ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్వేటర్ నెట్వర్క్ కార్యక్రమం కోసం తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నుకోబడిన రెండు కళాశాలల్లో గీతాంజలి కళాశాలఒకటన్నారు. ఈ ఉద్యమోత్సవ్ ముఖ్య ఉద్దేశం పెట్టుబడిదారులు విద్యార్థులకు మధ్య సారధిగా ఉండి అంకుర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిహెచ్‌లు మల్లారెడ్డి, సూర్యకుమార్, కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హరిశ్చంద్రారెడ్డి, డైరెక్టర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపల్ సాగర్, హెచ్‌ఒడి నీరజారాణి, ప్రోగ్రాం కన్వీనర్ నాగమణి, ఏఒ నవీన్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

### కోట మైసమ్మ దేవాలయంలో చోరీ యత్నాన్ని ఛేదించిన పోలీసులు




కేసు వివరాలను వెల్లడిస్తున్న షాద్‌నగర్ పోలీసులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 16 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలోని కోట మైసమ్మ దేవాలయ తాళాలు ధ్వంసం చేసి హుండీ దొంగిలించిన కొనిరెడ్డి వంశీ అనే వ్యక్తిని షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దేవాలయాలు, తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఇప్పటి వరకు ఇతడిపై షాద్‌నగర్, శంషాబాద్, కడ్తాల్, నందిగామ, కొత్తూరు, మహేశ్వరం, జడ్చర్ల, మూసాపేట్, వెల్దండ, షాబాద్ పోలీస్ స్టేషన్‌లలో మొత్తం 24 కేసులు నమోదయ్యాయని, పీడీ యాక్ట్ కూడా నమోదు చేసినట్లు తెలిపారు. జైలు నుండి బయటకు తిరిగి వచ్చాక కూడా మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నారని ఈనెల 14వ తేదీన కోట మైసమ్మ దేవాలయం గుడి తాళాలను పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు. గుడి పూజారి విఠల్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జోహెల్ డేవిస్, సైబరాబాద్ క్రైమ్ డీసీపీ నరసింహ్మా, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, శంషాబాద్ డీసీపీ రామ్ కుమార్, క్రైమ్ సీపీ శశాంక్ రెడ్డి, శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్, సబ్ ఇన్‌స్పెక్టర్ అవినాష్, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్ఐ శరత్ కుమార్, మోహన్, కరుణాకర్, జాకీర్, రఫి కేసును చేదించిన వారిలో ఉన్నారని, వీరికి పై అధికారుల ఆదేశానుసారం తగిన రికార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

## తహశీల్దార్ గౌతమ్‌కుమార్ భూ సర్వేలు

**మొయినాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలువడం కోసం తెచ్చిన రైతు భరోసా పథకం కోరకు మొయినాబాద్ మండల తహశీల్దార్ గౌతమ్ కుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి మండలంలోని హిమాయత్‌నగర్, దేవులపల్లి, తోల్కట్ట, నక్కలపల్లి గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో కలిసి భూములను క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు, వ్యసాయ భూమలు, వ్యవసాయేతర భూములు లను, సర్వే చేసి భూసేఖరణ నిర్వహించారు, ఈ సందర్బంగా ఎమార్వో గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో గతంలో రైతు బంధు పథకం ద్వార, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు కూడ వ్యవసాయ భూములుగా ఉండడంతో అన్ని రకాల భూములకు రైతు బంధు వచ్చిందన్నారు, ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా పేరుతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని, కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే రైతుభరోసా ఉంటుందన్నారు, గురువారం మండలంలోని గ్రామాలకు రెవెన్యూ సిబ్బందితో వెల్లి గతంలో వ్యవసాయ భూములుగా ఉండి ప్రస్తుతం లే ఔట్లు, రోడ్లు, ఫామ్‌హౌజ్‌లు, ప్లాట్లు, వివిధ కంపెనీలు, కాలేజీలు, విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థలుగా మారిన భూములను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారుల బృందాలతో తహసీల్దార్ గౌతమ్ కుమార్ క్షేత్రస్థాయిలో సర్వేనిర్వహించారు, ఈ కార్యాక్రమంలో వ్యవసాయ అధికారి పి అనురాధ, గిర్దవార్లు, రోజా, సుజీత్ రెడ్డి, సర్వేయర్ జలజ, ఏఈవోలు సునీల్, కుమార్ తధితరులు పాల్గొన్నారు,

## అమ్మవారి చీరెల బహిరంగవేలం

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయంలో అమ్మవారి చీరలను వేలం వేయనున్నట్లు ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి తెలిపారు. శ్రీగట్టుమైసమ్మ అమ్మవారికి భక్తుల నుంచి కానుకలుగా వచ్చిన చీరెలను అమ్మవారికి అలంకరించి తీసిన చీరెలు మూడు ఆదివారాలు వేలం వేస్తామని తెలిపారు. ఈనెల 19, 26 తేదీలలో ఫిబ్రవరి 2న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దేవస్థాన ప్రాంగణంలో విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కల్గిన భక్తులు మూడు వారాల పాటు వేలంలో పాల్గొని అమ్మవారి చీరెలను పొందవచ్చని ఈఓ భాగ్యలక్ష్మి సూచించారు.

## ఘనంగా గోదాదేవి అభిషేకం

**ఘట్‌కేసర్, జనవరి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో గోదాదేవి అభిషేకం-నోము కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా చివరి రోజున శ్రీగోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం కనులపండువలా నిర్వహించారు. మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పట్టువస్త్రాలను సమర్పించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలోని మండపంలో అమ్మవారికి వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ఆలయ ధర్మకర్తలు అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి నోము కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. ఆలయంలో గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు ముగిసాయి. ఈకార్యక్రమంలో ధర్మకర్తలు తిరువడందం పోరెత్తి లక్ష్మణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, రాజగోపాలాచార్యులు, గోవిందరాజాచారు ్యలు, అనంతసేనామాచార్యులు, శేషాచార్యులు, రఘునాథాచార్యులు, అచ్యుతాచార్యులు, పవనాచార్యులు, శ్రీపతిచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**ధారూరు,జనవరి 16, ప్రభాతవార్త:** పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని తహసిల్దార్ సాజిద బేగం, ఎంపీడీవో నరసింహులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా 1223 కొత్త రేషన్ కార్డులు వచ్చాయన్నారు. రేషన్ కార్డుకు అర్హులకు కారు గాని, ఇతర పెద్ద వాహనాలు ఉండరాదని భూమి 5 ఎకరాల లోపు ఉండాలన్నారు. సర్వే ఈ నెల 19 లోపు పూర్తిచేయాలని తెలిపారు. ఈ నెల 21, 22 తేదీలలో గ్రామాలను గ్రామసభలు నిర్వహిస్తామని, గ్రామ సభలో ఆమోదిస్తే కొత్త రేషన్ కార్డులు మంజూరు తయారీ తెలిపారు. తహసీల్దార్ తో పాటు జూమ్ మీటింగ్లో ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్, డిప్యూటీ తహసిల్దార్ విజేందర్, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓ సంజీవ్ రాథోడ్

## రైతు భరోసా అమలుకు సన్నాహాలు...

**-సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు పనిలో నిమగ్నమైన అధికారులు..**
**భూమిని పరిశీలించిన తహసిల్దారు,ఏవో**

**దుద్యాల్,జనవరి 16, ప్రభాతవార్త :** రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. అందుకుగా ా తహసిల్దార్ కార్యాలయంలో గురువారం అధికారులు కసరత్తులు మొదలుపెట్టారు. తహసిల్దార్ కిషన్ నాయక్, వ్యవసాయ అధికారిని హిమబిందులు మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుకు యోగ్యం కానీ భూములు గుర్తించే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తిస్తున్నామన్నారు. ప్లాట్లు, విక్రయాలకు సిద్ధం చేసిన వెంచర్లు, వ్యాపారాల కొరకు నిర్మించుకున్న నిర్మాణాలైన రైస్ మిల్లు, మైనింగ్, వాటర్ ప్లాంట్ లు వంటి వివిధ రకాల భూములను ముందుగా గుర్తించి వాటి సర్వేనెంబర్ ఆధారంగా చేసుకుని పరిశీలించి గుర్తిస్తామన్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని ఓ వ్యక్తి సాగు భూమిని ప్లాట్లుగా మార్చి గ్రామస్తులకు అమ్మడంతో అక్కడ ఇండ్లు నిర్మించుకున్నారు. ఆ భూమిని కూడ గతంలో రైతుబంధు అందింది దీంతో అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆ భూమికి ప్రస్తుతం అందించే రైతు భరోసాని నిలిపివేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ విరేష్ బాబు, ఏఈవోలు కేనం భావన, మాణికేశ్వరి, జ్యోతి తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**యాచారం,జనవరి 16, ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన పగడాల బుగ్గయ్య అనారోగ్యం కారణంగా గురువారం మృతి చెందాడు. మాజీ ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్, మంతన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు కడారి యాదయ్య లతో కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి మాజీ ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్ 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు తారసింగ్ పూజ,రమేష్, నక్క సత్య,నందు,లింగ, పఠాన్ అఖిల్ ఖాన్ బీసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

**కేశంపేట జనవరి 16 ప్రభాత వార్త** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గురువారం సంక్రాతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు కరోనాకర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి ఊడత్యవత్ లచ్చిరాంకు 5000 వేల రూపాయలనుబిస కరుణాకర్ రెడ్డి,రెండవ బహుమతి ఉడుతా వత్ రవికి 3000 వేల రూపాయలను చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, మూడవ బహుమతి కేతవత్ వెంకటేష్ కు 1500 రూపాయలను చిట్టి రెడ్డి వెంకటరెడ్డి లు అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, లాలమోని చంద్రయ్య ముదిరాజ్, గుత్తి శేఖర్, లాలమోని రాఘవేందర్, బిసా బచ్చిరెడ్డి, నిరంజన్, కాజా, పోగుల నర్సింలు, కుమ్మరి శేఖర్, మహాలింగం, కందన కృష్ణ , కందన శివయ్య, పోగుల నరేష్, బెల్లం కుమార్, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిచేసి చూపిస్తా: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



గంధానికి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ఎమ్మెల్యే, చైర్మెన్

**కొత్తూర్, జనవరి 16, ప్రభాతవార్త :** హజరత్ జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధిపై తను గొప్ప మాటలు చెప్పబోనని అభివృద్ధి ఎంటో చేసి చూపిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ హజరత్ జహంగీర్ పీర్ దర్గా పుణ్యక్షేత్రంలో ఉర్సు ఉత్సహాలను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా హుసేనీతో కలిసి ప్రారంభించారు.

ఈసందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలతో గంధోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. హజరత్ జహంగీర్ పీర్‌బురాన్ పీర్ బాబాలకు గంధంతో అభిషేకించారు. వందలాదిగా జనాలు గంధోత్సవానికి తరలివచ్చారు. ఈసందర్భంగా స్థానిక మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఒకప్పుడు దర్గాలో తమ చిన్నప్పుడు కందూరు పేరిట న్యాజ్ చేసే వారమన్నారు.

జహంగీర్ పీర్ దర్గాను నమ్ముకున్నందుకు తాను బాగుపడ్డానని నేడు ఈ స్థితిలో ఉండడానికి కారణం బాబా కారణం అన్నారు. నమ్ముకున్న దైవం మనల్ని ఎప్పుడు ఉన్నతంగా ఉంచుతుందని భక్తిశ్రద్దలతో నమ్మితేచాలని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక దర్గా అభివృద్దిపై గొప్పలు చెప్పనని అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత పదేళ్ల దర్గా అభివృద్దిపై నిర్లక్ష్యం జరిగిన మాట వాస్తవమేనని అయితే వాటిని పక్కన పెట్టి అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్టీసీ బస్‌స్టేషన్ నిర్మాణం కోసం స్థల సేకరణ జరిగిందని త్వరలోనే ప్రణాళికి చేపడుతామన్నారు. బాబా దీవెనలతోనే తమ అధికారంలోకి వచ్చామని ఎమ్మెల్యే స్పష్టంచేశారు.

దర్గా అభివృద్ధిపై వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా హుస్సేనీతో చర్చించడం జరిగిందని తప్పకుండా అభివృద్ధి పనులు చేపడుతామని వచ్చే ఉర్సులోపు దర్గా రూపురేఖలు మార్చుతామన్నారు.

జహంగీర్‌పీర్‌ఐటీఐను పాలమూరు నుండి షాద్‌నగర్‌కు మార్చుతాం.....

పాలమూరులో కొనసాగుతున్న జహంగీర్‌పీర్ ఐటీఐ విద్యాసంస్థను వచ్చే సంవత్సరం నాటికి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు మార్చుతామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా హుస్సేన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం రేవంత్‌రెడ్డిరాష్ట్రంలో సర్వతో ముఖాభివృద్ధి కొనసాగుతుందన్నారు. జహంగీర్‌పీర్ దర్గాలో ప్రత్యేకమైన అభివృద్ధి ప్రణాళికకు చర్యలు తీసుకుంటామన్నారు. జహంగీర్ పీర్ ఐటీఐ విషయంలో అభివృద్ధి చేయడమే కాకుండా స్థానిక ప్రజల మనోభవాలను అర్థం చేసుకుని ఇక్కడికి తరలిస్తామన్నారు. అదేవిధంగా బైపాస్‌రోడ్డు నిర్మాణం ఆర్టీసీ బస్‌స్టేషన్ తదితర సౌకర్యాలను కల్పిస్తామన్నారు.

భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతామన్నారు. దర్గా విషయంలో ఇబ్బందులు తలెత్తిన అంశాలలో తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో దర్గాని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, మాజీ బీపీ శివశంకర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సయ్యద్ సాదిక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవరెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, అందే మోహన్, కొత్తపేట ఉస్మాన్, వక్ఫ్‌బోర్డుఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత పోరాడాలి

**బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి.**
**డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్**

**తలకొండపల్లి జనవరి 16:ప్రభాతవార్త ;** తలకొండపల్లి ప్రస్తుతం విచ్చలవిడిగా పెరిగిపోతున్న గంజాయి మత్తుకు వ్యతిరేకంగా యువత పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్ పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మహమ్మారి విచ్చలవిడిగా పెరుగుతోందన్నారు. యువత, విద్యార్థులు దానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ ఎంత పకడ్బందీ చర్యలు తీసుకున్న అక్కడక్కడ ఇంకా ఆనవాళ్లు కొనసాగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలు, విద్యాసంస్థల్లో గంజాయి మత్తుకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు తీసుకుంటున్న ఇంకా నేటికి విద్యార్థులు దాని బారినబడి తమ జీవితాలను కోల్పోతున్నారని చెప్పారు. ఒకసారి ఈ వ్యసనాలకు బానిసైతే తమ కుటుంబాలను కోల్పోయే ప్రమాదం లేకపోలేదన్నారు. మరోవైపు ఆన్లైన్ బెట్టింగ్ లు కూడా పెరిగిపోతున్నయన్నారు. అందుకు ఇటీవల జరిగిన అనేక ఘటనలు గుర్తు చేస్తున్నాయన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ల వల్ల చేసిన అప్పులు తీర్చలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి కీడవచ్చాలు నిర్వహించిన మాదిరిగానే ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్న యువతను సన్మార్గంలో నడిపించడానికి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పనిచేయాలని కోరారు ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్ధు, సీఐటీయూ నాయకులు పెంటయ్య క్రీడాకారులు ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి ఎమ్మెల్యేకు తోడ్పాటు:హరగోపాల్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 16 :** ప్రభుత్వ జూనియర్‌కళాశాల నిర్మాణం ఒక గొప్ప సంకల్పం.. ఎమ్మెల్యేగా మీ విజయానికి తొలిమెట్టు.. అసెంబ్లీలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించి విద్యారంగాన్ని తీర్చిదిద్దే దిశగా గురిపెట్టు అంటూ ప్రొఫెసర్ హరగోపాల్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను అభినందించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సీఎం వచ్చేలా సహకరించాలని కోరుతూ ఆయన గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే పాదాభివందనం చేశారు.

శాలువాతో సత్కరించిన అనంతరం ఇద్దరు కలిసి మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉత్సవాల గురించి ఎమ్మెల్యేతో ఆయన చర్చించారు. అక్కడి నుండి ఎమ్మెల్యే ఆయనను నేరుగా నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యావంతులను వెలుగులోకి తెచ్చిన ఈ కళాశాలను పునరుద్దరించాలనే ఎమ్మెల్యే శంకర్ సంకల్పం చాలా గొప్పదని అన్నారు. తాను చదివిన మొగిలిగిద్ద పాఠశాలతో పాటు నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. విద్యారంగానికి సంబంధించి ఎమ్మెల్యే చేసే ప్రతి కృషి వెనుక తన సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్యే ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పదవులు ఉండే రాజకీయ నాయకులు స్వార్థ పూరితంగా



కళాశాల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్యే

ఆలోచిస్తారని, అలా కాకుండా అందరి నాయకులకు భిన్నంగా ఎమ్మెల్యే శంకర్ ఎంతో కృషి, పట్టుదలతో చరిత్రలో తన పేరు నిలిచిపోయేలా చేసుకున్నారని అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యాధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా నియోజకవర్గంలో పాఠశాలల పరిస్థితి తెలుసుకున్నానని, పలుచోట్ల వివిధ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరించారు. వాటన్నింటినీ పూర్తి స్థాయిలో పరిష్కరించి సర్కారు బడులను ప్రైవేటుకు ధీటుగా మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత పదేళ్లతో కేసీఆర్ హయాంలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థ గురించి ప్రొఫెసర్ హరగోపాల్‌కు ఎమ్మెల్యే శంకర్ వివరించారు. పాలమూరు ప్రజావేదిక కన్వీనర్ రాఘవులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబరన, అగ్గనూరు విశ్వం, చల్లా శ్రీకాంత్ రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, అందె మోహన్, దంగు శ్రీనివాస్ యాదవ్, బాల్‌రాజ్ గౌడ్, మాధవులు, సయ్యద్ ఖదీర్, ముబారక్ పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా పట్టుదల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది : ఎమ్మెల్సీ



**కేశంపేట జనవరి 16 ప్రభాతవార్త** నేటి సమాజంలో యువత తమకు ఇష్టమైన క్రీడా రంగాలలో రాణించాలని విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు బంగారంలా ఉంటుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ 2 ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిది గా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరిక శ్రమపెరిగి ఆరోగ్యంగా ఉంటారని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీ తత్వం పెరిగి కసి పట్టుదలతో ముందుకు వెళ్తారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత కష్టపడి గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ రాష్ట్రస్థాయి వరకు ఎదగడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు మగ్గుచూపితే భవిష్యత్తు అంతా బంగారంలా ఉంటుందని ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కేశంపేట మాజీ జడ్పిటిసి నర్సింగ్ రావు, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ సావిత్రి బాల్ రాజు గౌడ్ , మాజీ ఎంపిటిసిలు యాదయ్య, కోటేశ్వర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి, నాయకులు శేఖర్ పంతులు నాగిళ్ల వెంకట్, పురుషోత్తం గౌడ్, శేఖర్ గౌడ్, ప్రేమ్ గౌడ్, కిశోర్, మల్లేష్, బాలయ్య, రాములు, ఆంజనేయులు యాదగిరి, రాజు, నరేం దర్ రెడ్డి, శివ కుమార్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**.యాచారం,జనవరి 16, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్న కార్యకర్త మృతి పార్టీకి తీరంలోటని బాధాకరమని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రోజున కొత్తపెల్లి గ్రామంలో కొండాపురం దశరథ ఆకస్మికంగా మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకొని అతని దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాహాయం దహన సంస్కరణ కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వెంకటయ్య. బాలయ్య. రహీం, కొండాపురం కృష్ణ, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న రాచర్ల, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త** శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి తల్లి (మాతృమూర్తి) తుంకి మల్లమ్మ మృతిచెందటంతో స్ఫూర్తి అసోసిషియేసన్ వారు ఆర్థిక సహాయంను బాధిత కుటుంబానికి అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో ఆ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగ అంత్యక్రియల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంను వారు అందజేశారు. గ్రామంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతనంగ ఏర్పడిన స్ఫూర్తి అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, నాయకులు తుంకి వెంకటేశ (ఆర్టీసి), జీడిమెట్ల మల్లేశ్, తుంకి వెంకటేశ, తుంకి మల్లేశ్(పోలీస్), అంతాయిపల్లి నాగేశ్, అన్నంగల మహిపాల్, తుంకి నర్సింహ్మా, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి వెంకటేశ, తుంకి కుమార్(మాజీ ఉపసర్పంచు), ఉద్దెమర్రి వెంకటేశ, అంతాయిపల్లి నర్సింహ్మారావు,తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి మాతృమూర్తి మల్లమ్మ మృతిచెందటంతో పలువురు కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు.

## ప్రమాదకరంగా ఉన్న భారీ కటౌట్ల తొలగింపు



**శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త:** అలియాబాద్ చౌరస్తా వద్ద వాహనదారులకు అడ్డుగా ప్రమాదకరంగ ఉన్న భారీ కటౌట్లను, ఫ్లెక్సీలను మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది వాటిని తొలగించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద భారీ కటౌట్లు,ఫ్లెక్సీలు, వాటి కర్రలు వాహనదారులకు ఇబ్బందిగా, ప్రమాదకరంగ ఉండటంతో వాటిని ట్రాఫిక్ పోలీసులు తొలిగించారు. ప్రమాదాలను నివారించటానికి ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవటం పట్ల పలువురు వాహనదారులు, పాదచారులు కూడ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్‌రహదారిన చౌరస్తాల వద్ద రోడ్డుకు అడ్డుగా ఇబ్బందికరంగా ఏర్పాటు చేస్తే ఇక తొలగించనున్నట్లు స్పష్టం అవుతుంది. ఎసిపి వెంకట్‌రెడ్డి వెంట ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద షాపూర్‌లో మల్లన్న గుడికి శ్రీకారం

**శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య**



**శంషాబాద్. జనవరి 16. ప్రభాతవార్త.** దేవాలయాలు మనుషులను సన్మార్గంలో నడపడానికి దోహదం చేస్తాయని శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. పెద్ద షాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న మల్లన్న దేవాలయానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. యాదవ సంఘం నాయకులందరూ కలిసికట్టుగా ఉండి త్వరలోనే దేవాలయం నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎల్లయ్య ముదిరాజ్ తెలిపారు. పెద్ద షాపూర్ గ్రామంలో మల్లన్న దేవాలయాన్ని నిర్మించాలని యాదవ సంఘం సభ్యులు ముందుకు రావడం పట్ల ఆయన అభినందించారు. మల్లన్న దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి దైవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులతో పాటు గ్రామ ప్రముఖులు బోద్దం కృష్ణ యాదవ్ ,బి మహేందర్, నారాయణ, తాళ్లపల్లి నందు, పి బాలు, రమేష్, జి కృష్ణ. ఆంజనేయులు. ప్రవీణ్, శ్రీనివాస్. ఈశ్వరయ్య, టి మహేందర్. బొద్దం శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన రవీందర్ నాయక్



**శంషాబాద్. జనవరి 16. ప్రభాతవార్త.** అలీ కోల్ తండా లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్టుకు శంషాబాద్ మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ బహుమతులను అందజేశారు. అలీ కోల్ తండాలో రెండు రోజులపాటు జరిగిన మాజీ సర్పంచ్ లింబియా నాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంటులో వెంకీ నాయక్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. రెండవ స్థానంలో గణేష్ నాయక్ జట్టు నిలిచింది. రెండు జట్ల సభ్యులకు రవీందర్ నాయక్ బహుమతులు అందజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజన యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తూ ఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని తెలిపారు.

## మాజీ సర్పంచ్ మన్నెమ్మ సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాజకీయ ప్రముఖులు**



**నందిగామ జనవరి 16 ప్రభాతవార్త** రాజకీయాల్లో అపర మేధావి, సర్పంచ్ గా రాజిలేని పోరాటం చేసి చేగూరు అభివృద్ధికి పాటుపడిన మాజీ సర్పంచ్ మన్నెమ్మ మృతి పట్ల షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ లు తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మన్నెమ్మకు. నివాళులర్పిస్తూ ఆమె మృతదేహానికి పూలమాలవేసి సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను,మన్నెమ్మ ఇరువురం ఒకేసారి సర్పంచ్ గా ఎన్నికయ్యామన్నారు. ఫరూక్ నగర్ నుండి చేగూర్ మీదుగా బుగ్గోనిగూడ వరకు రోడ్డు నిర్మాణం కోసం కృషిచేసిన ఘనత ఆమెదేనన్నారు. ఆమె కుమారుడు కృష్ణను ఓదార్చి ధైర్యం చెప్పారు. సంతాపం తెలిపిన వారిలో విశ్వం, జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, జాల్ల గూడెం రాజు, మంకాల శ్రీశైలం, గుండాల వేణు, సాలయ్య, ఆవులశివ లు ఉన్నారు.

